తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
12 మే 2025
పేజీలు : 10
Follow :

# రూ.1.8 కోట్లతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు

- అంక్షాపూర్, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రాలలో ఏర్పాటు
- ఏడు గ్రామాలలో తీరినలో వోల్టేజి సమస్య
- ఆదివారం పవర్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ





**నంగునూరు, మే 11 (జనం సాక్షి)**
నంగునూరు మండలం రాంపూర్, అంక్షాపూర్ గ్రామాలలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలలో రూ.1.80 కోట్లతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచారు. దీంతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని ఏడు గ్రామాలలో విద్యుత్ సమస్య తీరుతుంది. అంక్షాపూర్‌లోని 33/11 విద్యుత్ ఉపకేంద్రంలో 3.15 మెగా వోల్ట్ ఆంపియర్ల(ఎంవీఏ) పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్, రాంపూర్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను బిగించారు. రూ.1.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన వీటిని సిద్దిపేట జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ చంద్ర మోహన్ ఆదివారం ప్రారంభించారు. అంక్షాపూర్, నాగరాజు పల్లి, ఖానాపూర్, రాంపూర్, పాలమాకుల, జేపీ తాండా, మగ్దుంపూర్ గ్రామాలలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండుకు అనుగుణంగా విద్యుత్ అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో 3.15 ఎంవీఏ, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో అంక్షాపూర్, ఖానాపూర్, నాగరాజుపల్లి విద్యుత్ ఫీడర్లు ఉన్నాయి. వీటి కింద గృహ, గృహేతర విద్యుత్ కనెక్షన్లు 791, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 825 ఉన్నాయి. రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో పాలమాకుల, మగ్దుంపూర్, రాంపూర్, జెపి తాండా, పారిశ్రామిక విద్యుత్ ఫీడర్లు ఉన్నాయి. వీటి పరిధిలో గృహ, గృహేతర విద్యుత్ కనెక్షన్లు 2,056, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 1590 ఉన్నాయి. వ్యవసాయ విస్తీర్ణం, వ్యవసాయ బోర్లు పెరగడంతో పాటు గృహ గృహేతర అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది. దీంతో విద్యుత్ మిగతా 2లో..



# అమ్మ మనసు అమృతం

- ఎండిఆర్ ఫౌండేషన్ బాలింతలకు బేబీ కిడ్స్ పంపిణీ
- ఫౌండేషన్ కో-పౌండర్ మాదిరి పృథ్వీరాజ్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11 (జనం సాక్షి)**
బిడ్డడు ఎలాటివాడైనా.. అమ్మకు అపురూపమే.. ఆ శిశువు ఆమెకు బంగారమే. అటువంటి ప్రేమకు నిదర్శనంగా నిలుస్తోంది అమ్మ అని ఎండిఆర్ ఫౌండేషన్ కో-పౌండర్ మాదిరి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మాతృదినోత్సవం సందర్భంగా పఠాన్ చెరువులో ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ చిన్నారులు ఏ చిన్న విషయమైన తండ్రి కంటే తల్లితోనే మాట్లాడే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రతి విషయాన్ని తల్లితోనే చర్చించడం జరుగుతుందని చిన్నతనంలోనే మొదట ఓనమాలు దిద్దించేది తల్లే. తల్లితో ఉండే చనువు తండ్రితో ఉండదన్నారు. అందుకే అమ్మ ఒడి జీవితంలో ఉన్నతికి బాటలు వేస్తుందని, ఏ పురాణాలు తీసు కున్నా, ఎవరి చరిత్ర తిరగేసినా అందులో అమ్మ కష్టమే కనిపిస్తుందని అన్నారు. అనంతరం పృథ్వీరాజ్ తల్లి మాదిరి తులసి లక్ష్మి బాలింతలకు అవసరమైన నిత్యవసర వస్తువులతో కూడిన బేబీ కిట్లను స్వయంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఎండిఆర్ ఫౌండేషన్ చేపడుతున్న నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మదర్స్ డే ప్రత్యేక కేక్ కట్ చేసి, సమాజ నిర్మాణంలో తల్లుల పాత్రను గౌరవిస్తూ అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, మహిళా శక్తీకరణ తదితర రంగాల్లో ఎన్టీఆర్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతున్నాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏలేశ్వరు, కల్పనా, జఖీరా, ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రోహిత్‌ను పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూర్ మే 11 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ రోహిత్ ఇటీవలే జరిగిన 68వ జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరుపున పోటీల్లో పాల్గొన్న రోహిత్ గేమ్ ఆడుతుండగా గాయపడగ ఆదివారం రోజు బానోత్ రోహిత్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి గాయం జరిగిన ధైర్యంగా పోటీల్లో అడినందుకు అభినందించినారు. అనంతరం సీతారాంపల్లీ గ్రామానికి చెందిన రైతు కాంటూరీ వీరేశం ఆవు పిడుగు పడి చనిపోగా వారిని పరామర్శిం చారు. గట్లమల్యాల గ్రామంలో ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ రైతు బంధు సమితిఅధ్యక్షులు ఇంగే నరేష్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒజల్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి,మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు ఇంగే నరేష్, మాజీ వార్డు సభ్యులు రంగు వెంకన్న గౌడ్, లోకటి వెంకటేశం, ఇటికెల రమేష్, మాటూరి రాజు,పరిశరములు, చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అమరవాయి సందర్శించిన చిన్న జీయర్ స్వామి

**మల్దకల్ మే 11(జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఆదివారం శిష్యుడు వెంకటేశ్వరరెడ్డి గృహంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామికి పాదపూజ నిర్వహించారు. అలాగే మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారీ ప్రహ్లాద రావు స్వామీజీకి శ్రీ తిమ్మప్ప స్వామి చరిత్ర పుస్తకం అందజేసి ఘనంగా సన్మానించి దేవాలయం సందర్శించాలని కోరారు. అందుకు స్వామీజీ సరైన సమయంలో దేవాలయానికి వస్తానని తెలిపారు. పలువురు భక్తులు స్వామీజీని దర్శించుకున్నారు.

# లైసెన్సు సర్వేయర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11 (జనం సాక్షి)**
లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా రూ. 100 రూపాయలు రుసుము చెల్లించి లైసెన్స్ సర్వే శిక్షణ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై (60శాంతం) మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో



తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 6302476752, 8498855991, 9885453556లకు సంప్రదించాలని సూచించారు.

## కరెంటు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- తెలంగాణ రజక రిజర్వేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక



**నాగర్ కర్నూల్ మే 11 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉచిత కరెంటు బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి. అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని బీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను గతంలో రెండు సార్లు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కలిసి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగ యువతకు, వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు. జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ. మండల అధ్యక్షులు. కొత్ర మల్లేష్. జిల్లా కార్యదర్శి సురేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి రాములు. బొమ్మ కంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వీర సైనికుల క్షేమం కోరుతూ పూజలు



**కృష్ణ, మే11 (జనం సాక్షి):**
కృష్ణ మండలం కున్సిలో ఆదివారం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో భారత పాకిస్తాన్ యుద్ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మన దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న భారత సైనికులకు విజయం, ఆయురారోగ్యాలతో వృద్ధి చెందాలని వారి ఆత్మ స్థైర్యం పెంపోందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అఖిల పక్ష నాయకులు ప్రధాన అర్చకులు శ్రీకాంత చారి, మహేష్ స్వామి చేతుల మీదుగా ప్రతేక పూజలు నిర్వహించారు. యుద్ధంలో అసువులు బాసిన వీర జవానుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప మాట్లాడుతూ దేశ ప్రధాని తీసుకునే ప్రతి నిర్ణయనికి మద్దతుగా దేశ ప్రజలందరూ నిలువడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకులు గుళప్ప తాత, దేవరి శివు పూజారి గ్రామ అఖిల పక్షం నాయకులు రుద్రప్ప సౌకరి, శరణప్ప గౌడ, బన్నప్ప సౌకరి , టీ సుదర్శన్,పల్లె సురేష్,మెంబెర్ మహాదేవప్ప, పూజారి సాబు, మ్యాకలి భీమ్, దేవిందరప్ప నల్లే సాయిబాన్నా, జనార్ధన్ గౌడ్, సబూగౌడ్, సుగురప్ప సౌకరి, కొండా శరణుగౌడ్ , వినోద్ ఎల్ ఐసి గిరి,ఉప్పరి శరణప్ప, లోకేష్,, పిట్టల మహేష్, అలిగేరి శివ, శివాజీ,తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్:పూజలు నిర్వహించిన అఖిల పక్షం నాయకులు

## నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లికార్జున్

**జడ్చర్ల, మే 11 (జనం సాక్షి):**
సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ పోరం జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన నీరడి మల్లికార్జున్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ పరిధిలో



సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్.టి.ఐ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, ఆర్టిఐఏఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు నియోజకవర్గం బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# 8 కేంద్రాల్లో పాలిసెట్ నిర్వహణ

- ఈనెల 13న పాలిసెట్
- సిద్దిపేటలో 5, గజ్వేల్‌లో 3 కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 3801 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదు




**నంగునూరు, మే 11 (జనం సాక్షి)**
రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా, వ్యవ సాయ, వెటర్నరీ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష (పాలిసెట్-2025) ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుండి నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందని రాజగోపాల పేట ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ప్రధానా చార్యులు, సిద్దిపేట, గజ్వేల్ పాలిసెట్-2025 పరీక్ష కేంద్రాల సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్.కృష్ణారావు వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 3801 మంది అభ్యర్థులు పాలీసెట్- 2025 పరీక్ష రాస్తున్నారని తెలిపారు.

వీరి కోసం జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేటలోని అయిదు పరీక్షా కేంద్రాలలో 2606 విద్యార్థులు గజ్వేల్‌లోని మూడు పరీక్షా కేంద్రాలలో 1195 విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు.

సిద్దిపేట పట్టణ పరిధిలోని చిన్నకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లో 500 మంది, పొన్నాలలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో 456 మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎ-కేంద్రంలో 600 మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి-కేంద్రంలో 600 మంది, సిద్దిపేట రైతు బజార్ దగ్గరనున్న ప్రతిభ డిగ్రీ కళాశాలలో 450 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ లో 350 మంది, గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర హబ్)లో 400 మంది, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(బాలుర హబ్)లో 445 మంది పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ నెల 13 వ తేదీన పాలిసెట్- 2025 పరీక్షక రాసే అభ్యర్థులను పరీక్ష రోజు ఉదయం పది గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం పది గంటలకే పరీక్ష హాలుకు చేరుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ లో రెండు వైపులా వివరాలను నింపి సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి పరీక్ష ప్రారంభమవుతుంది అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని చెప్పారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, హెచ్. బి పెన్సిల్, ఏరేజర్, బ్లూ లేదా బ్లాక్ ఇంక్ బాల్ పెన్ తప్పకుండా తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఇవ్వరని వివరించారు.

## రూ.1.8 కోట్లతో

# పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు





ఉపకేంద్రాలలోని పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం సరిపోడం లేదు. ఫలితంగా లో వోల్టేజి ఏర్పడి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం విద్యుత్ సిబ్బందికి కష్టంగా మారింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల పొలాలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా తయారయింది. రాబోయే రోజుల్లో వోల్టేజీని, విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నివారించడానికి పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు అనివార్యం అయింది. ఈ రెండు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఏర్పడుతున్న విద్యుత్ సమస్యపై టీజీఎస్పీడీసీఎల్ ఏడీఈ సుధాకర రెడ్డి, స్థానిక ఏఈ మారుతి కలిసి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను డీఈ, ఎస్ఈల దృష్టికి తీసుకు వెళ్లారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంట్లో భాగం గానే రెండు విద్యుత్ ఉప కేంద్రాలలో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొంది విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. దీంతో అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రానికి రూ.80 లక్షలతో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్, రాంపూర్ ఉప కేంద్రానికి రూ.ఒక కోటితో ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయ్యాయి.

దీంతో అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో 3.15 ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో నూతనంగా మంజూరైన ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఆదివారం బిగించినట్లు టీజీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ చంద్రమోహన్ తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్లు పెరుగుతున్న విద్యుత్ భారాన్ని తట్టుకుంటాయని డీఈ రామచంద్రయ్య చెప్పారు. ఏడీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ మారుతి, లైన్ మెన్ సంపత్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచినందుకు మగ్దుంపూర్, రాంపూర్, అంక్షా పూర్, ఖానాపూర్ గ్రామాల రైతులు టీజీఎస్పీ డీసీఎల్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఘనంగా నరసింహ జయంతి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 11 (జనం సాక్షి):** నారాయణపేట లక్ష్మి నరసింహ సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం నరసింహ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి సుప్రభాతం నిర్మాల్యం పంచామృతాభిషేకం తులసి అర్చన అలంకరణ భజన పల్లకి సేవ వసంత పూజా ప్రత్యేకపూ జలతో పాటు పలు కార్య క్రమాలు నిర్వహించారు. విశేషంగా నరసింహ జపహెూ మాన్ని శాస్త్రబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోషి రఘు ప్రేమాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ నరసింహస్వామి మహిమలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి అనిల్ దేశాయి హరీష్ ఆచార్య శ్రీహరి ప్రహ్లాద శ్రీపాద నరసింహ భీమ్ శంకర్ రావు శేషు బీంషన్ రావు సీతా రామారావు అనంతరావు శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానందా తదితరులు పాల్గొన్నారు. వేసవి ధార్మిక శిక్షణ శిబిరం ప్రారంభం 15 రోజులపాటు చిన్నారులకు ఆధ్యాత్మిక అంశాలపై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. భగవత్ నామాల ప్రాధాన్యత ఆధ్యాత్మిక అంశాలపై చిన్నారులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ వేసవి శిబిరం ఐదు రోజులు రాఘవేంద్ర స్వామి ఆలయం ఐదు రోజులు ఉత్తరాది మఠం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఐదు రోజులు అనంతసేన స్వామి దేవాలయాల్లో



వేసవి శిక్షణ శిబిరం జరగడం జరుగు తుందని శ్రీపాద కులకర్ణి తెలిపారు. అలాగే సోమవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన ఓబుళాపురం రఘోత్తం రావును,సేవాకర్త జాజాపుర్ తిర్మల్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బోరు మోటర్ చోరీ మహిళకు జైలు శిక్ష

**రేవల్లి, మే 11 (జనంసాక్షి)**

నాగర్ కుర్నూల్‌కి చెందిన నల్లవోతుల బుజ్జమ్మ శనివారం ఉదయం నాగపూర్ గ్రామానికి చెందిన బాలకృష్ణ చారి ఇంట్లో బావి మోటార్, కేబుల్ వైర్ దొంగతనం చేయటంతో శనివారం కేసు నమోదు చేసి, ఆదివారం వనపర్తి కోర్టులో హాజరు పరచగా, వనపర్తి సివిల్ జడ్జ్ 14 రోజులు రిమాండ్ విధించారు. గతంలో కూడా నాగర్ కర్నూల్, బిజినపల్లి లో దొంగతనాలు చేయగా, ఈమెపై పలు కేసులు ఉన్నట్లు రేవల్లి మండల ఎస్ఐ రజిత తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నంగునూర్, మే 11 (జనం సాక్షి)**

మండల పరిధిలోని నంగునూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఆదివారం 2001-2002 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అందరం కలవడం సంతోషంగా ఉందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పటి రోజుల్లో వున్నా అనుబంధాన్ని, జ్ఞాపకాలను, నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకుల మృతి



**జడ్చర్ల, మే 11 (జనం సాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో జాతీయ రహదారి సమీప వ్యవసాయ పొలంలో ఆదివారం విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కావేరమ్మపేట గ్రామానికి చెందిన రైతు గుమ్మకొండ ఆంజనేయులు (30) తన వ్యవసాయ పొలంలో డ్రిల్లర్ ట్రాక్టర్‌తో విద్యుత్తు స్తంభానికి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ గురై ఆంజనేయులుతో పాటు ట్రాక్టర్ హెల్పర్ మనీష్ మృతి చెందినట్లు సమాచారం ఆంజనేయులకు భార్య, బాబు, కూతురు ఉన్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

- తల్లిదండ్రులను గౌరవిద్దాం
- అమ్మను కనురెప్పల కాపాడుకుందాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి







**వనపర్తి బ్యూరో మే11 జనంసాక్షి**

సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని, అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాథలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

## ఎంగేజ్మెంట్‌కు హాజరైన ఎమ్మెల్యే



**మల్దకల్ మే11 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఆదివారం ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందునాయకులు పెద్దొడ్డి రాముడు కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు వెంకటన్న, కోటిరెడ్డి,చిన్న రాములు,మేస్త్రి తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్సెట్ ఫలితాలలో తూప్రాన్ గీతా కాలేజ్ విద్యార్థుల విజయకేతనం







**తూప్రాన్ మే 11 (జనం సాక్షి):**

ఎంసెట్ ఫలితాలలో తూప్రాన్ గీతా కాలేజ్ విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు గీత స్కూల్ కరెస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో షేక్ అక్రం 4887 ర్యాంకు , కేతావత్ ఆశీర్వాదం 5164 ర్యాంకు ఏ.సాయి నిహంత్ 5347 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ర్యాంకు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ఎం. వి.కృష్ణ, కె. వి.ప్రసాద్ ప్రిన్సిపాల్ టి.రాజు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## ఇరు వ్యక్తులపై కేసు నమోదు

**రేవల్లి, మే 11 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని కేశంపేట గ్రామానికి చెందిన కొత్త తాండ లోని కష్ణ నాయక్, రేకయ్య నాయక్ ఇరు వ్యక్తులపై రేవల్లి మండల పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల మేరకు ఇరు కుటుంబ సభ్యుల ఇంటి మధ్య ఉన్న షేరు సందు విషయంలో చాలాసార్లు గొడవలు పెట్టుకునేవారు. శనివారం రాత్రి కూడా పాత కక్షలు మనసులో పెట్టుకొని గోడవపడటంతో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. పలుమార్లు నచ్చ చెప్పినా వినకపోవడంతో ఇద్దరి పై కేసు నమోదు చేశామని రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## చారకొండ బైపాస్ రోడ్డు నిర్మాణం వద్ద కారు బోల్తా

**చారకొండ, మే 11 (జనంసాక్షి)**

కోదాడ- జడ్చర్ల రహదారి మండల కేంద్రంలో అదుపుతప్పి కారు బోల్తా పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ శంషుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ కు చెందిన ప్రియ గుప్తా అనే వ్యక్తి హైదరాబాద్ కూకట్ పల్లిలో ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరారు. వంగూరు మండలం శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద దారి తప్పి చారకొండ కి వచ్చారు. చారకొండ బైపాస్ నిర్మాణ పనుల వద్ద మట్టి కుప్పను ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది. దీంతో కారులో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శంషుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని కారు పరిశీలించారు.





## శ్రీ కృష్ణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ వారి సహకారంతో వైద్య శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మే 11 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ వారి సహకారంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలో బిగ్ టీవీ ఛానల్ సామాజిక సేవ కోసం వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 139 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత, నాయకులు పాలాది రామ్మోహన్, వైద్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రికులు లోక కళ్యాణాన్ని కాంక్షించాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,మే11(జనంసాక్షి):** ముస్లింల ఆరాధ్య స్థలాలైన మక్కా మదీనాల సందర్శన కొరకు వెళుతున్న ఉమ్రా యాత్రికులు లోక కళ్యాణం కొరకు ప్రార్థించాలని మాజీ వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉద్బోధించారు. ఆదివారం వనపర్తి పట్టణం 11 వ వార్డుకు చెందిన మక్బూల్, అతని భార్య ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. 3వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి గారి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, ఇమ్రాన్ బిన్ అలీ, జోహెబ్, అరిఫ్ పాషా, అలిమ్ , నసిమ్ ఖాన్, వాహి ద్ , ఖలీల్ ఖాదర్ పాషా సయ్యద్ జమీల్ , చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు సునీల్ వాల్మీకి, ముద్దసర్, తాజా మొల్ సయ్యద్ ఆరిఫ్ , అజీజా?న్, సుగురు వెంకటేష్, నందిమల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఈఏపీసీఈటీలో రావూస్ విజయదుందుభి

**వనపర్తి, మే 11(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఈఏపీసీఈటీలో పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన రావూస్ కాలేజీ విద్యార్థులు ఇంజనీరింగు అగ్రికల్చర్ విభాగాల్లో విజయదుందుభి మోగించారు. ఇంజనీరింగు విభాగంలో బి .గాయత్రి 5760,కె. హర్షవర్ధన్ 13607,అగ్రికల్చర్ విభాగంలో ఆర్ వెంకటేశ్ 4416, బి .శ్రీను 17599, సి. కార్తీక్ 16643,కె. పవిత్ర 23086, హుదా తబస్సుమ్ 24456 వ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు .ప్రతి కనబరచిన విద్యార్థులను మేనేజ్ మెంట్ ప్రతినిధులు ప్రతి కనబరచిన విద్యార్థులను మేనేజ్ మెంట్ ప్రతినిధులు ప్రిన్సిపాల్ ఈ. రాంకుమార్ ,మేనేజ్ మెంట్ ప్రతినిధులు ఎ .శ్రీనివాస్, కె. శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, రమేశ్ రెడ్డి తదితరులు అభినందించారు.



# ఎఫ్ సెట్‌లో అక్షయ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కొండాపూర్ మే 11 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎఫ్ సెట్,-2025 ఫలితాలలో స్థానిక మల్లాపూర్ ఎక్స్ రోడ్‌లో గల అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ప్రిన్సిపల్ శ్రీశైలం తెలిపారు. ఎఫ్ సెట్ -ఇంజనీరింగ్ విభాగంలో పి.అపర్ణ-1542 ర్యాంకు, కె.అభిరామ్-1735, వి.శృతిక 4795, ఏ.అభిషేక్-5026, వై.దుర్గాసాయి మనోజ్-8617, యండి.ముదాసీరుద్దీన్-9822, సారిక-10737 ర్యాంక్, గుణప్రీత్-15303 ర్యాంకులు సాధించారు.

**ఎఫ్ సెట్ -అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో..**

ఈ సాయి పూజిత-6558 ర్యాంక్, రానా తబస్సుమ్-7712 ర్యాంక్ పి.నివారిక-7748 ర్యాంక్, సుప్రియ గురాంగ్ -9712 ర్యాంక్, విష్ణు ప్రియ-15453 ర్యాంక్,




కే.అబల-13803 ర్యాంక్ సాధించారు. వీరితో పాటు 13 మంది విద్యార్థులు యిరవై వేల లోపు ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల కరేస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపల్ శ్రీశైలం, అకాడమిక్ డైరెక్టర్ భానుచందర్ రెడ్డి, డైరెక్టర్లు రాజా గౌడ్, సుధాకర్ జోషి, అదానక బృందం అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ గా సంగారెడ్డి లోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విగ్రహ ప్రతిష్ఠలో చిన్న జీయర్ స్వామి



**గద్వాల్ రూరల్ మే11 జనంసాక్షి**

గద్వాల మండలం కొండపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులతో భక్తులు గ్రామస్తులు కలిసి శిలామండపం ఏర్పాటు చేసి రామలింగేశ్వర స్వామి రామాలయ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గద్వాల నియోజకవర్గ రాజకీయ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వేలాదిమంది భక్తులు ధ్వజస్తంభ ప్రతిష్ఠ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 11 (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కేంద్రంలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 12 సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశారు.12న సోమవారం తెల్లవారు జామున అభిషేకం 8.30 గంటలకు పల్లకి సేవ 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం,12 గంటలకు సతునారాయన వ్రతం,మధ్యాహ్నం 1 గంటలకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం జరుగుతుంది. 13న ఉదయం లోకకళ్యాణం కోసం విష్ణు సహస్రనామ హోమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేస్తారు. స్వామి వారి జాతర ఉత్సవాల్లో భక్తులు అశేషంగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## రాచూర్‌లో ప్రీమియర్ లీగ్

- విజేతగా గోకమళ్ల ఫైటర్స్
- ద్వితీయ స్థానంలో నిలిచిన చేతన స్ట్రైకర్స్
- తృతీయ స్థానంలో నిలిచిన శివాజీ వారియర్స్
- క్రీడలలో గెలుపోటములు సహజం
- కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్



**వెల్దండ మే 11 (జనంసాక్షి) :**

మండల పరిధిలో రాచూర్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఆర్ పీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ 5 విజేతగా గోకమళ్ల ఫైటర్స్ నిలిచింది. ద్వితీయ స్థానంలో చేతన స్ట్రైకర్స్ నిలిచింది. తృతీయ స్థానంలో శివాజీ వారియర్స్ నిలిచింది.విజేతగా గెలిచిన జట్టుకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, గున్నేళ్ళ శ్రీనివాస్‌లు 30 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 20 వేల నగదు షీల్డ్‌ను మాజీ సర్పంచ్ రామ చంద్రారెడ్డి అందజేశారు. తృతీయ విజేతకు 15 వేలు షీల్డ్‌ను మేఘన ఫౌండేషన్ నిర్వాహకులు కరుణాకర్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ మాట్లాడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఉండాలని అన్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోకమళ్ల రాజు, మల్లోజు రాజు, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి ఇద్దరికి తీవ్రగాయాలు

- ధాన్యం కుప్పల వల్లనే ప్రమాదం

**శివ్వంపేట మే 11 జనంసాక్షి:**



రోడ్డుపై అరబోసిన ధాన్యం కుప్పలతో పాటు ఎదురుగా వస్తున్న డీసీఎంను తప్పించబోయి ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ఘటన గోమారం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఒరిస్సా చెందిన సంజీవ్, కేశవ్ గోమారం శివారులో గల హచరీస్లో పనిచేస్తున్నారు. హచరీస్ నుండి గోమారం గ్రామంలో నిత్యావసర సరుకులు తీసుకొని తిరిగి హచరీస్‌కు వస్తుండగా సికింద్లపూర్ నుండి వస్తున్న డీసీఎంను తప్పించబోయి బైక్ అదుపుతప్పడంతో సంజీవ్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా కేశవ్‌కు కాళ్లకు చేతులకు గాయాలయ్యాయి. గాయాలు అయిన వారిని 108లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# క్రీడలతో మానసిక ప్రశాంతత

**ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ - విన్నర్‌గా కల్వకుర్తి, రన్నర్‌గా ఊరుకొండ పేట**



**ఊర్కొండ మే 11, (జనం సాక్షి):** ఊరుకొండ పేట జడ్పీహెచ్ఎస్ మైదానంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉదయం కల్వకుర్తి, ఊరుకొండ పేట జట్టుకు టాస్ వేసి మ్యాచ్‌ను ముఖ్య అతిథులు ప్రారంభించారు. టోర్నమెంట్ ఫైనల్లో కల్వకుర్తి 11 బుల్లెట్స్ విన్నర్‌గా, ఊరుకొండ పేట రన్నర్‌గా నిలవడం జరిగింది. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి దాత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి 30 వేల రూపాయలు, రెండో బహుమతి దాత జర్పులవత్ రమేష్ నాయక్ 15వేల రూపాయలు, టోర్నమెంట్ జట్లకు షీల్డ్ దాత మ్యాకల శ్రీనివాసులు దాతలుగా వ్యవహరిం చారు.

గెలుపొందిన జట్లకు ముఖ్య అతిథుల చేతుల మీదగా నజరానాతో పాటు షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట మాజీ ఎంపీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఊర్కొండ పేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, ఊరుకొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులు వహిదొద్దీన్,మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి యువసేన సభ్యులు సందీప్, బండి మల్లేష్, నిర్వాహకులు ఊరుకోండపేట క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఆంజనేయులు(మాస్), అశోక్ రెడ్డి, శ్రీశైలం సిద్ధు, సీనియర్ క్రీడాకారులు జంగయ్య, షబ్బీర్, జహంగీర్, ఇబ్రహీం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమకు సారథి..అనుబంధాల వారధి..

**- జిల్లాలో ఘనంగా ప్రపంచ మాతృదినోత్సవం**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11 (జనం సాక్షి)**

తొలి నేస్తం.. తొలి గురువు.. తొలి ప్రేమ.. అన్నీ అమ్మే... కోపంతో అరిచినా... ప్రేమతో అక్కున చేర్చుకుంటుంది. కొంటె పని చేసినా... నా బంగారమే అంటూ ఒళ్లోకి తీసుకుంటుంది. బెత్తంపట్టి అక్షరాలను నేర్పిస్తుంది. చేయిపట్టి ప్రపంచాన్ని చూపెడుతుంది. మార్గాలెన్ని ఉన్నా మంచి దారిలోనే వెళ్లాలని, మాటలెన్ని అంటున్నా.. చూసినదాన్నే నమ్మాలని నిక్కచ్చిగా చెబుతుంది. అందరి జీవితాల్లో అడుగడుగునా అమ్మ ఉంటుంది. అనుక్షణం అమ్మ తోడు ఉంటుంది. కానీ తన కోసం క్షణం కూడా ఆలోచించని అమ్మ కోసం ఓ రోజు ఉందని గుర్తు చేసేదే 'మాతృదినోత్సవం. సంగారెడ్డి జిల్లాలో ఆదివారం మాతృదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అమృతవర్షిణి 'అమ్మ' 'నవమాసాలు నినుమోసి కని పెంచి పెద్ద చేసిన తల్లి రుణమును తీర్చనీ తరం వత్సా' అన్నాడో సాహితీకారుడు. మాతృత్వం గొప్పతనాన్ని తెలిపే అక్షర సత్యమిది. అమృతవర్షిణి 'అమ్మ'. తను కరిగిపోతూ లోకానికి వెలుగునిచ్చే కొవ్వొత్తి లాంటిది మాతృమూర్తి, అమ్మ ప్రత్యక్ష దైవం. 'బ్రహ్మ తాను అన్నిచోట్ల ఉండలేక అమ్మను సృష్టించాడంటారు. అందుకే త్యాగానికి ప్రతీక అమ్మ మమతల పొదరిల్లులో ఆత్మీయానుబంధాల కల్పతరువు అమ్మ, కుటుంబానికి చుక్కాని, పిల్లలకు మార్గదర్శకురాలు. ఒక్కమాటలో చెప్పాలంటే కుటుంబం గుండెచప్పుడు, శరీరం సహకరించే వరకు కుటుంబం కోసం సర్వం ధారబోసే అమ్మ అవసాన దశలో బిడ్డల రెక్కల గూడుకింద హాయిగా విశ్రాంతి తీసుకోవాల్సి ఉన్నా అందరికీ ఇది సాధ్యం కావడం లేదు. చివరి రోజులు 'అమ్మ'కు భారమవుతున్నాయి. మానవ సంబంధాల విలువ తగ్గిపోయి మాతృత్వ మాధుర్యం కరువుతోంది. కన్నవారే కాదనుకుంటున్నారు. అమ్మ త్యాగాన్ని మర్చిపోతున్నారు. తమకు భారమనో, సంతోషాలకు అడ్డంకనో, వీలుకాదనో, అవకాశం లేదనో కుంటిసాకులతో వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. వృద్ధాశ్రమాల్లో పెట్టి కాస్తయినా బాధ్యత వహిస్తున్నది కొందరైతే, అనాథల్లా రోడ్డుపాలు చేస్తున్న ప్రబుద్ధులు ఎందరో, బిడ్డల నిర్వాకాన్ని చూసే గుండెబద్దలవుతున్నా



మమకారం అనే చట్రంలో చిక్కుకున్న 'అమ్మ' దాన్ని మౌనంగానే భరిస్తోంది తప్ప తప్పు అని ఎలగెత్తి చాటడం లేదు. అమ్మ లేకపోతే... అమ్మ లేకపోతే నాన్న జీరో అన్న వాస్త వాలు అనేక సర్వేల్లో వెల్లడ య్యాయి. చాలా మంది భర్తలు పక్కన భార్య లేకపోతే ఒక్క పని కూడా చేసుకోలేరని తేటతెల్లమైంది. ముఖ్యంగా 88 శాతం మంది భర్తలు భార్య లు లేకుండా పిల్లలను బయటకు తీసుకె ళ్లడం లేదని ఇటీవల ఓ సంస్థ సర్వే వెల్లడించింది. ఇంటి పనులు పంచుకోవడంలోనూ, పిల్లలను చూసుకోవ డంలోనూ 33 శాతం మంది భర్తలు వ్యవ హరిస్తున్నట్లు తేలింది. 70 శాతం మంది తండ్రులు తమ ఆఫీసు పనివేళల్లో కొంత సమయాన్ని తగ్గించుకుని పిల్లలతో గడుపు తున్నట్లు వెల్లడైంది. 65 శాతం మంది తండ్రులు కనీసం రెండు మూడు గంటల పాటు పిల్లలతో గడుపుతున్నారు. ఈ పిల్లల సంరక్షణలో తల్లి పాత్రే కీలకంగా ఉంది. ఇటీవల సోషల్ మీడియాలో వెలుగు చూసిన వాస్తవాలను పరిశీలిస్తే రాజ స్థాన్కు చెందిన ఓ కుటుంబంలో భర్త చనిపోతే ముగ్గురు ఆడపిల్లలను తన రెక్కల కష్టంపై చదివించి ముగ్గురు ఐఏఎస్‌కు ఎంపికయ్యేలా ఆ తల్లి చేసిన కష్టం దేశాని కే ఆదర్శంగా నిలిచింది. ఇలాంటి తల్లుల సంరక్షణలో ఎందరో పిల్లలు సమాజంలో విలువైన స్థానాలను అధిగమించారు. ఏ చిన్న విషయమైనాతల్లితోనే... చిన్నా రులు ఏ చిన్న విషయమైన తండ్రి కంటే తల్లితోనే మాట్లాడే పరిస్థితి ఉంది. ప్రతి విషయాన్ని తల్లితోనే చర్చించడం జరుగుతుంది. చిన్నతనంలోనే మొదట ఓనమాలు దిద్దించేది తల్లే. తల్లితో ఉండే చనువు తండ్రితో ఉండదు. అందుకే అమ్మ ఒడి జీవితంలో ఉన్నతికి బాటలు వేస్తుందని పెద్దలు చెబుతారు. ఏ పురాణాలు తీసు కున్నా, ఎవరి చరిత్ర తిరగేసినా అందులో అమ్మ కష్టమే కనిపిస్తుంది. అన్ని బాధ్యతలు వహిస్తూ....ఒక్కప్పుడు వంటగదికే పరిమితం అయిన అమ్మ బాధ్యతలు నేడు ఎన్నో రకాలుగా పెరిగాయి. భార్యగా, తల్లిగా, ఉద్యోగిగా సమాజం అసమానతలను ఎండ గడుతూ ఆరోగ్య సమాజం నిర్మాణానికి అనేక బాధ్యతలు చేపడుతుంది. ఎంతో మంది తల్లులు ఉద్యోగ బాధ్యతలు చేపడుతూ తెల్లవారు నుంచి రాత్రి నిద్రపోయే వరకు పిల్లల బాధ్యతల పట్ల నిబద్ధతతో మెలుగుతూ ఆచారాలను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విధి పరీక్షలో అన్నీ తానై... పుట్టుకతోనే తమ్ముడికి నాకు జన్యుపరమైన లోపం....అధ్యాపకురాలు మౌనిక.......కుమార్తె, కుమారుడు దివ్యాంగులు.. ఆదాయం వచ్చే మార్గంగాని, ఆదుకునే నాథుడుగాని లేని పరిస్థితుల్లో ఆ ఇంటి ఇల్లాలి పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఊహించుకోండి. కానీ మనోధైర్యమే తన సమస్యలకు పరిష్కారమని, విధిని ఎదురించి గెలపడమే తన ముందున్న కర్తవ్యమని నమ్మిన. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మాపూర్ గ్రామానికి చెందిన మఠం బసవమ్మ -రాచయ్య స్వామి ప్రస్తుతం సంగారెడ్డిలో స్థిరపడిపోయారు. విరు ఇడ్లీ బండి నడుపుకుంటూ వికలాంగులైన ఇద్దరు పిల్లలను ప్రయోజకులను చేశారు. వారి నమ్మకాలను వృధా చేయకుండా కష్టపడి చదివి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా ఇంటి నుండి విధులు నిర్వహిస్తున్న. తమ్ముడు రేవపయ్య స్వామి ప్రభుత్వ జూనియర్ లెక్చరరిగా విధులు నిర్వహిస్తున్నారు. మా నాన్న అమ్మ వయోభారం, అనారోగ్యం సమస్యలతో పోరాడుతున్న ఇప్పటికీ తమ్ముడు నేను తల్లిదండ్రులపైనే ఆధారపడుతున్నాం. జన్మ జన్మలకు తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేం.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చిలప్ చేడ్, 11మే జనంసాక్షి :** రోడ్డు ప్రమాదంలో మరణించిన పన్యాల శ్రీధర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శి ంచారు. మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ పన్యాల పోచయ్య కుమారుడు పన్యాల శ్రీధర్ శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ హైవేపై రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శించారు. శ్రీధర్ తల్లిదండ్రులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, లక్ష్మణ్, సయ్యద్ హుసేన్, షఫీ, గోపాల్ రెడ్డి, ముకుంద రెడ్డి, యాదగిరి విట్టల్, ఇస్తారి యాదగౌడ్, సత్యం, బాల్ రాజు, పోచయ్య, క్రిష్ణ, రాజు, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్యంలో నేహా సింగ్ అద్భుత ప్రదర్శన




**వీపనగండ్ల, మే 11 (జనం సాక్షి)** భాగ్యనగరంలోని ఉప్పల్ మినీ శిల్పారామంలో 9 నెలల గర్భవతి అయిన నేహా సింగ్ భరతనాట్యంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా నేహాసింగ్




మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా ఈ ప్రదర్శన ఇవ్వడం జరిగిందని అన్నారు. తల్లి తన బేబీ కోసం ఎంతలా పరితపిస్తుందో ఈ ప్రదర్శన ద్వారా తెలపడానికి వైద్యురాలు సలహా మేరకు ఈ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చానని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కారకులైన గురువు మాధవి, జీవిత భాగస్వామి కార్తీక్, వైద్యురాలు నా బాధ లక్కన్ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ 9 నెలల గర్భవతి అయిన నేహాసింగ్ ఎంతో ధైర్యంతో భరతనాట్య ప్రదర్శన అద్భుతంగా చేసిందని కొనియాడారు.

## ప్రాచీన కాలం నాటి నాటకానికి ప్రోత్సాహకం





**వెల్దండ మే 11 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని రాచూర్ గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎల్లమ్మ నాటక ప్రదర్శనకు గ్రామ యువ నాయకులు గోకమల్ల క్రాంతి కుమార్, పడకంటి వెంకటేష్, గుత్తి చంద్రశేఖర్ లు నిర్వాహకులు దుబ్బ రామార్జున్ గారికి రూ. 15000 అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.